మెదక్ । సంగారెడ్డి । సిద్దిపేట
వార్త

## విద్యార్థుల మెస్ చార్జీలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 14,ప్రభాతవార్త :**పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు జరుపుతుందని త్వరలోనే విద్యార్థులకు శుభవార్త చెబుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గురుకుల హాస్టల్లలో సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతి జిల్లాలో కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, విద్యశాఖ అధికారులు గురుకుల హాస్టల్లను బాధ్యతగా సందర్శించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని అదేశించమన్నారు. గురుకులాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానిక నిధులతో ప్లాంటేషన్ పనులు పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. విద్యారంగ సమస్యలకు రూ.5 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. యువరైతులకు వ్యవసాయ అధారిత పథకాలకు అవసరమైన రుణాలు ఇప్పించేందుకు తాను, తన యంత్రాంగం ప్రత్యేక శ్రద్ద తీసుకుంటుందన్నారు.

## సమగ్ర శిక్షా సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

**వర్గల్, ఆగస్టు 14 (ప్రభాతవార్త):**

సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర అధ్యక్షుడు దుందిగల్ యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం సమగ్ర శిక్షా వర్గల్ మం డల కమిటీ ఆధ్వర్యంలో మరణించిన సమగ్ర శిక్షా ఉద్యోగులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, అప్పటి వరకు తక్షణమే బేసిక్ పే అమలు చేయాలన్నారు. ఆరోగ్య బీమా రూ.5 లక్షలు, జీవిత బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి పది లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వంలోగానీ సమగ్రశిక్షలోగానీ ఉద్యోగం కల్పించాలన్నారు. సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని లేదంటే దశల వారీగా నిరసనలు తెలియజేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డ్యాగ నవీన్‌కుమార్, కోశాధికారి సొప్పరి కరుణాకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, కెజిబివి ప్రత్యేకాధికారి రజిత, మండల అధ్యక్షుడు ర్యాకల భూపాల్, జనార్థన్, శ్రీకాంత్, కృష్ణవేణి, కవిత, కెజిబివి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఎస్పికి జాతీయ జండాను అందచేస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

## హర్‌ఘర్ తిరంగాకు జాతీయ జండాల పంపిణీ

### -ఎస్పికి జండాలు అందచేసిన కలెక్టర్

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** హర్‌ఘర్ తిరంగ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరికి బుధవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జాతీయ జండాలను, తెలంగాణ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ పివిఎస్ రెడ్డి పంపిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలకు సంబంధించిన ఉత్తరాలను అందచేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి హెడ్ పోస్ట్ ఆఫీస్ పోస్టుమాస్టర్ పరమేశ్వర్, డిప్యూటీ పోస్ట్ మాస్టర్ శ్రీనివాస్ గౌడ్, ఎస్‌బిసిఓ ఇంచార్జి రమావత్ సురేష్, తపాలా సిబ్బంది కామేష్, రామకృష్ణ, భాస్కర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు14 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. మైదానాన్ని పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. జెండా ఏర్పాట్లు, మైదానం సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లను పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. శకటాలు తిరిగే ప్రదేశమును ఏర్పాటు చేసే స్థలాలను చూశారు. వేదిక, సభకు హాజరయ్యే వారు కూర్చోవడానికి సిట్టింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తిచేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్సాన్‌పల్లి గురుకుల పాఠశాలను సందర్శించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి



గురుకుల పాఠశాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలోగల తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. గురుకుల పాఠశాలలో వివిధ తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలలో ఎమైన సమస్యలు ఉన్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పహరి గోడ లేక కుక్కలు,పందులు వస్తున్నాయని తెలిపారు. సరిపడా మరుగుదొడ్లు లేవని తాగునీటి వసతి కల్పించాలని కలెక్టర్ వివరించారు. సమస్యలను త్వరలోనే పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు వడించడానికి తయారు చేసిన వంటకాలను క్షుణంగా పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలన్నారు. ఆయన వెంట ప్రిన్సిపల్ మార్ట్, అర్బన్ ఎంపిడిఓ, ఎంపిఓ తదితరులు ఉన్నారు.

## మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలో బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్ ఆధ్వర్యంలో బుధవారం భారీ జాతీయపతాకంతో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జెన్నపురెడ్డి సురేందర్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. మహనీయుల త్యాగఫలమే స్వాతంత్రం అన్నారు. ప్రధాని మోడీ పిలుపు మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా ప్రదర్శన ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తాలో జనగణమనతో ముగిసింది. కార్యక్రమంలో నాయకులు తిరుమల,శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, స్వరూప, శంకర్‌బాబు, వీరాచారి, లక్ష్మణ్, రాజేందర్, తిరుపతి, సాయి, స్వామి పాల్గొన్నారు.




భారీ జాతీయ పతాకంతో ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

# డాక్టర్లు సమన్వయంతో పనిచేయాలి

- 24 గంటలు రోగులకు పరీక్షలు చేసి ఫలితాలను త్వరగా అందించాలి
- సరిపడా మందులు, టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉండాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



జిల్లా ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 14 ప్రభాతవార్త:**

డాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని, 24 గంటలు రోగులకు పరీక్షలుచేసి ఫలితాలను త్వరగా అందించాలని, సరిపడా మందులు, టెస్టింగ్‌కిట్స్ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి జిల్లా వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.రోగుల సమాచారం పక్కాగా రికార్డు చేయాలని, బ్లడ్ బ్యాంకులో సేవలు కొనసాగుతున్నాయి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యుల నుంచి జిల్లా ఆసుపత్రిలో ఉన్న వైద్యుల వరకు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. ఆసుపత్రిలో రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయి? హాస్పిటల్‌లో ఏదైనా సమస్యగాఉందా అంటూ అన్ని వార్డుల్లో ఉన్న రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టోర్ రూమును పరిశీలించి సిబ్బందిని మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రోగుల సమాచారం హాస్పిటల్‌లో ఉండాలన్నారు. గ్రామంనుంచి వచ్చిన వ్యక్తికి త్వరగా పరీక్షలు చేయడం ద్వారా, పరీక్షల ఫలితాలను త్వరగా అందించడం ద్వారా ఆ గ్రామంలో మరొక వ్యక్తికి ఆ వ్యాధి రాకుండా చర్యలు తీసుకొని ఎంటనే అవగాహన కార్యక్రమంతో పాటు వైద్యసిబ్బంది అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలన్నారు. అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగ్యూ, మలేరియాలాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.గురుకుల పాఠశాలలో, కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రిలో ల్యాబ్‌లు 24 గంటలు పని చేయాలన్నారు. త్వరగా రోగులకు ఫలితాలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షల ఫలితాలు త్వరగా అందించాలన్నారు. సీజన్ వ్యాధులు పరీక్షలు ఆలస్యం చేయడం ద్వారా ఆ ప్రాంతంలో వ్యాధి అధికంగా సంక్రమించే ప్రమాదం ఉందన్నారు. పరీక్షలకిట్స్ అన్ని అందుబాటులో ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిఎంహెచ్‌వో శ్రీరామ్, ఆసుపత్రి సూపరింటిండెంట్ శివదయాల్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండా అకృతిలో కూర్చుని దేశభక్తిని చాటుతున్న విద్యార్థులు

## జాతీయ జెండా ఆకృతిలో మెరిడియన్ విద్యార్థులు

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మెరిడియన్ పాఠశాల విద్యార్థులు జాతీయ జెండా ఆకృతిలో కూర్చుని దేశభక్తిని చాటారు. జాతీయ జెండాలోని మూడు రంగులకు అనుగుణంగా రంగు రంగు టోపిలను ధరించి విద్యార్థులు దేశభక్తి గేయానికి అనుగుణంగా చప్పట్లతో తోటి విద్యార్థులను ఆకర్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్స్ రాజేందర్‌రెడ్డి, సౌజన్యలు మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తి భావాలను పెంపొందించాలని అలాగే స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేసుకొని జెండా రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దేవేందర్‌రెడ్డి, రాజా వెంకటరెడ్డి, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలుర విద్యా సౌదంలో సమస్యలు పరిష్కరించాలి

### -యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాచారం శేఖర్

**గజ్వేల్, ఆగస్టు 14 (ప్రభాతవార్త):** పట్టణంలోని బాలుర విద్యా సౌదంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని భారత ఐక్యవిద్యార్థి ఫెడరేషన్ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గజ్వేల్ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాచారం శేఖర్ మాట్లాడుతూ బాలుర విద్యాసౌదంను పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత లేకుండా పోయిందని, నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వేల మంది విద్యార్థులు చదువుకుంటున్న ఆట స్థలం లేకపోవడం వల్ల స్పోర్ట్స్‌లో రాణించలేకపోతున్నారని అన్నారు. విద్యాసౌదంలో విద్యుత్ దీపాలు, వాచ్‌మెన్ లేకపోవడంతో బయట వ్యక్తులు రావడంతో మత్తు పానీయాలు, మాదకద్రవ్యాలకు నిలయంగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిమ్మాపురం యాదగిరి, నీరుడి స్వామి తదితరులు ఉన్నారు.



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న యుఎస్ఎఫ్ఐ నాయకులు



ఆలయం భూమిలో బోర్డును ఏర్పాటు చేసిన దృశ్యం

## దేవాలయ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

### -ఈవో శశిధర్

**గజ్వేల్, ఆగస్టు 14 (ప్రభాతవార్త):** దేవాలయ భూములు, ఆస్తులను ఎవరైనా ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు చేపడతామని గజ్వేల్ రామాలయం శివాలయం ఈవో శశిధర్ హెచ్చరించారు. బుధవారం గజ్వేల్ ఐఓసి సమీపంలోగల రామాలయం శివాలయంకు సంబంధించిన ఆరు ఎకరాల రెండు గుంటల భూమిలో దేవాదాయ శాఖ భూములుగా పరిగణిస్తూ బోర్డును ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఈవో శశిధర్ మాట్లాడుతూ 500 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన రామాలయం శివాలయం నిర్వహణ కోసం గతంలో దాతలు భూములు ఇవ్వడం జరిగిందన్నారు.వాటిద్వారా వస్తున్న ఆదాయాన్ని దేవాదాయశాఖ ద్వారా ఆలయ నిర్వహణకు ఖర్చుచేయడం జరుగుతుందన్నారు. భూముల వ్యవహారంలో ఇటీవల పలువురు కోర్టునుఆశ్రయించడం జరిగిందని, దీనిపై దేవాదాయ శాఖ స్పందిస్తూ ఇంప్లీడ్ పిటిషన్ వేయడం జరిగిందని తెలిపారు. ఆలయాల భూముల విషయంలో ఎవరైనా చట్టాలను అతిక్రమించి కబ్జాలు చేసినా, క్రయ విక్రయాలు చేసినా ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని ఈవో తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది నరసింహారెడ్డి, రవీందర్, నాయకులు కళ్యాణ్‌కార్ నర్సింగరావు, మల్లేశం, అమరేందర్‌రావు, రాజు, స్వామి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిశోధన రంగంలో కీలక ముందడుగు

## బివిఆర్ఐటి, ఐకెపి ప్రైమ్ మధ్య కీలక ఒప్పందం

**నర్సాపూర్ రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** బీవీఆర్ఐటి, ఐకేపీ ప్రైమ్ మధ్య కీలక ఒప్పందం జరిగింది. హైదరబాద్ 9-08-24 విద్యాపరిశోధనలో కీలక ముందడుగు పడింది. మంగళవారం నాడు బీవీఆర్ఐటి మరియు ఐకేపి ప్రైమ్ మధ్య జరిగి ఈ అవగాహన ఒప్పందం ఆగస్టు 13,2024 సంతకాలు జరిగినట్లు వారు తెలిపారు. ఈ భాగస్వామ్యంతో విద్యార్థులు మరియు ఫ్యాకల్టీ సభ్యుల పరిశోధన, నూతన ఆవిష్కరణలు, మరియు ఉత్సాహవంతమైన వ్యాపార యజమానులను మరింతగా ప్రోత్సహించడానికి అనువైన వాతావరణం సృష్టించబడుతుందన్నారు. ఈ ఒప్పందం కింద బీవీఆర్ఐటి విద్యార్థులకు ఐకేపీ ప్రైమ్ ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయి ఇంక్యూబేషన్ సదుపాయాలు పరిశోధన సాధనాలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. బీవీఆర్ఐటి ప్రిన్సిపల్ డా,, సంజయ్ దుబే, ఐకెపి ప్రైమ్ ప్రతినిధులుఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగినట్లు తెలిపారు. పరిశోధన రంగంలో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇచ్చి, యువతను నైపుణ్యాలతో సమృద్దిగాచేయడమే ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ ఎంఒయూ ద్వారా విద్యార్థులు, పరిశోధకులు ఇన్నోవేటర్స్‌కు అనేక కొత్త అవకాశాలు లభించనున్నట్లు తెలిపారు. ఈ భాగస్వామ్యం రెండు సంస్థలకు పరస్పరాభివృద్ధికి దోహదం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీవీఆర్ఐటి నుండి డా. సంజయ్ దుబే, డా,, సుజనా, అలాగే రోహిత్ సిర్సా, ఐకెపి నాలెడ్జ్ పార్క్ నుంచి డా,, సునిత, శ్రీ మనిష్, డా,విశులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొడుతూ మతోన్మాదాన్ని ఉసిగొలుపుతుందన్నారు. దీంతో దేశ సమగ్రతకు ఐక్యతకు భంగం వాటిల్లుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలే పాలన సాగించాలన్నారు. రైతులకు ఇవ్వాలని రైతుబంధు వెంటనే అమలు చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. సీపీఐ నాయకులు శంకర్, మంద పవన్ తదితరులు మాట్లాడారు. సమావేశంలో పార్టీ నాయకులు మల్లేష్, వనేష్, బన్సీలాల్, రూపేష్,రజిని, పద్మ, శ్రీనివాస్, సుదర్శనచారి, జనార్ధన్, మధు,మల్లేష్,భూమయ్య, దయానందరెడ్డి, రాజేశం, నర్సింహారెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న వెంకటరెడ్డి



మంజీర అభయారణ్యంను సందర్శిస్తున్న ఐఎఎస్ అధికారులు

## అభయారణ్యాన్ని సందర్శించిన ఐఎఎస్ అధికారులు

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** మంజీరాబ్యారేజ్ సమీపంలోని మంజీర అభయారణ్యాన్ని రాం సార్ గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపినట్లు స్టేట్ విట్ ల్యాండ్ అథారిటి సభ్యులు కార్యదర్శి ఐఎఎస్ ధికారి ప్రశాంతి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టి సౌభ్యాగత మిషన్ కార్యక్రమంలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించిన 2రోజుల వర్క్‌షాప్‌లో భాగంగా స్టడీ టూర్ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ ఛేంజ్ గవర్నమెంట్ ఆఫ్ఇండియా ఆధ్వర్యంలో ఐఏఎస్ అధికారుల బృందం బ్యారేజ్‌సమీపంలోని మంజీరా అభయారణ్యంను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలం, శీతాకాలం, వేసవి కాలంలో ఆయా సీజన్లకు అనుగుణంగా వివిధ రకాల వలస పక్షులు మంజీరా నది మధ్యలో ఉన్న 9 దీవులకు వలస వస్తున్నట్లు తెలిపారు. రాంసార్ గుర్తింపు వల్ల మంజీర అభయారణ్యం ప్రపంచ స్థాయి గుర్తింపు అభిస్తుందని, అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా బోటుపై ఐఎస్ అధికారుల బృందం మంజీరా అభయారణ్యంలోని 9 దీవుల సముదాయంలో విస్తరించి ఉన్న వైల్డ్ లైఫ్ ఆంక్షరీని సందర్శించారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను కేంద్ర బృంధం తలికించింది. కార్యక్రమంలో కేంద్ర బృంధం సభ్యులు కీర్తి మానవస్తా, కల్త్రెరసన్, డాక్టర్ జాన్సే మాత్యు, వికాస్‌చంద్రగుప్త, శ్రీకాంత్, డాక్టర్ మనోజ్, చంద్రం సింగ్, రాంబాబు, సంగారెడ్డి జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీధర్, అధికారులు పాల్గొన్నారు.

## దేశ విభజనలో ప్రాణాలు కోల్పోయిన వారిని గుర్తు చేసుకోవాలి

### -బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్




సమావేశంలో మాట్లాడుతున్న గడ్డం శ్రీనివాస్

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు14 ప్రభాతవార్త:** దేశ విభజనలో ప్రాణాలు కోల్పోయిన వారిని గుర్తు చేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం అనేకమంది పోరాటాలుచేస్తూ ప్రాణ త్యాగాలు చేయడం జరిగిందన్నారు. వారి త్యాగాల మూలంగానే ఇప్పుడు స్వతంత్ర భారతంలో మనం జీవిస్తున్నామని, స్వాతంత్ర్యం రాక ముందు ఈ దేశం ఒకటిగాను ఉంటుందని భావిస్తే స్వాతంత్ర్యం వచ్చిన ఒక రోజు ముందే పాకిస్థాన్ భారతదేశం నుండి విడిపోవడం ప్రత్యేక దేశంగా ఏర్పాటయ్యేందుకు అప్పటి నెహ్రూ, గాంధీలు దానికి అంగీకరించారన్నారు. ఈ దేశ విభజనలో ప్రాణాలు కోల్పోయిన వారిని గుర్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి పదవి వ్యామోహమే అని, పదవి కోసమే దేశాన్ని, ధర్మాన్ని, సంస్కృతి సంప్రదాయాలు, మనుషులను ఎంతవరకైనా తీసుకువెళ్లే చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ఇన్‌ఛార్జి సంతోష్, వీణ, ఎంఎల్ఎన్. రెడ్డి, శ్రీనివాస్, సతీష్, నాయకులు రాములు, సుభాష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

### -పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ

**వర్గల్, ఆగస్టు 14 (ప్రభాతవార్త):**

ఎస్‌జిటి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పిఆర్‌టియు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ పేర్కొన్నారు. వర్గల్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి నేతృత్వంలో మండల మాజీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డితో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వర్గల్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11, 12 జీవోలు సవరింపజేసి నూతనంగా 5600 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ పోస్టుల మంజూరికి ఎమ్మెల్సీలతో పాటు రాష్ట్ర కమిటీ తీవ్రంగా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అలాగే పిఎస్ హెచ్ఎంలు పదివేలకు పెంచి డిఎడ్, బిఎడ్ అర్హత కలిగిన అందరికి పదోన్నతులు త్వరలోనే దక్కనున్నట్లు తెలిపారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు ఉండడంతో పాటు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా పిఆర్‌టియు సంఘం కృషి చేస్తుందని తెలిపారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులు, ఉచిత కరెంటు కూడా పిఆర్‌టియు సంఘం ద్వారానే సాధ్యమైందని పేర్కొన్నారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు త్వరలోనే పాత పెన్షన్ జివో రానుందని, సిపిఎస్ రద్దు కోసం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వివరించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుభాష్‌చందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రశాంత్‌కుమార్, శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పిఆర్‌టియు సభ్యత్వం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ

# ప్రజలకు అండగా ఉంటా..

**-మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..**



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న కాలనీ వాసులు

**నేరేడ్‌మెట్, ఆగస్టు14,ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన ఎల్లప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని కేశవ్‌నగర్, భగత్‌సింగ్ నగర్, వాజ్‌పేయినగర్ కాలనీ వాసులు ఆయనను కలిసి వాజ్‌పేయినగర్‌లో ఆర్‌యూబి నూతన అలైన్‌మెంట్ ప్రకారం సుమారు 50 నుండి 70గజాల స్థలం కోల్పోవడం జరుగుతుందన్నారు. అదే జరిగితే ఎన్నో వేల పేద కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ఎటువంటి ఆధారం లేకుండా దీన పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. గతంలో రోడ్డు వెడల్పు చేసినప్పటికి అప్పగి టిడిపి ప్రభుత్వం హయాంలో తాము స్థలాన్ని కోల్పోయామన్నారు. కాని ఇప్పటి వరకు ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదన్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసమే తాను ఉన్నానని, ప్రజల కోసం ఎంతటి దూరమైన వెళతానని అన్నారు. ఆర్‌యూబి అలైన్‌మెంట్ ద్వారా నష్టం ఎవ్వరికి జరగకుండా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, ప్రవీణ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి



ఖాజాగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పిఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ సుచరితరెడ్డి తదితరులు

**గచ్చిబౌలి, ఆగస్టు 14 ప్రభాతవార్త**

దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన స్వాతంత్ర సమరయోధులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని పైడి రాకేష్‌రెడ్డి(పిఆర్ఆర్) ఫౌండేషన్ డైరెక్టర్ సుచరిత రెడ్డి అన్నారు. బుధవారం పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖాజాగూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుచరితరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు జాతీయ జెండాలను అందజేశారు. అనంతరం సుచరితరెడ్డి మాట్లాడుతూ జాతీయ జెండాలను ప్రతి ఒక్కరు తమ ఇంటిపై ఆవిష్కరించి దేశ భక్తిని చాటాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని యువతకు సూచించారు. పైడి రాకేష్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాలిటెక్నిక్ చదువుతున్న వందలాది మంది పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నామని, బాగ్ లింగంపల్లిలో ఒక్క రూపాయి ఓపీతో కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో పైడి రాకేష్‌రెడ్డి ఫౌండే షన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు పనులు పరిశీలించిన బండ్లగూడ కమిషనర్



బిటి రోడ్డు పనులను పరిశీలిస్తున్న కమీషనర్ శరత్‌చంద్ర

**నార్సింగి, ఆగస్టు 14 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని ప్రిస్టేజ్ విల్లాస్ నుంచి వివేకానంద విగ్రహం వరకు జరుగుతున్న ఆర్అండ్‌బి రోడ్డు పనులను కమీషనర్ శరత్‌చంద్ర బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాధనంతో చేస్తున్న పనులు పది కాలాల పాటు పదిలాంగా నిలిచి ఉండేలా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని డిఇ, ఏఈలను ఆదేశించారు. ప్రజల ఇబ్బందులను దూరం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు. కార్పోరేషన్ పరిధిలో ఎక్కడ సమస్య ఉన్నా వెంటనే అక్కడికి వెళ్లి పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి అవసరమైన నిధులు విడుదల చేస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులైనా, అధికారులైనా ప్రజలకు జవాబుదారి తనంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అప్పగించిన పనులను నాణ్యతతో పూర్తి చేసి, ప్రజల మెప్పు పొందేందుకు కృషి చేస్తున్నామని కమీషనర్ శరత్‌చంద్ర తెలిపారు.

## సిసి రోడ్డు వేయాలని జిహెచ్ఎంసి కమిషనర్‌కు వినతి



కమీషనర్ ఆమ్రపాలికి వినతి పత్రం ఇస్తున్న బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్రలు పురస్కరించుకొని సుప్రసిద్ధ బాలాపూర్ గణేషుడు నిమజ్జనార్థం తరలివెళ్లే బాలాపూర్ నుండి చాంద్రాయణగుట్ట వరకు అస్తవ్యస్తంగా గుంతలమయంగా ఉన్న రహదారులకు బిటి మరమ్మతులు చేయకుండా సిసి రోడ్లుగా నిర్మించాలని బాలాపూర్‌కు చెందిన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి జిహెచ్ఎంసి కమీషనర్ ఆమ్రపాలిని అదే విధంగా హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఈ మేరకు బుధవారం వారిని వేర్వేరుగా కలిసిన మేయర్ వారికి వినతి పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా రహదారుల దుస్థితిని వారికి వివరించి తాత్కలిక మర మ్మతులకు బదులు శాశ్వత పరిష్కార దిశగా సిసి చేయాలని కోరారు.

## ఎస్‌వి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం

**సరూర్‌నగర్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా సమీపంలోనున్న ఎస్‌వి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ జ్యోతి తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలు అందించే జాబితాలో ఎస్‌వి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రభుత్వం చేర్చిందని ఆమె పేర్కొన్నారు. స్త్రీ వ్యాధులు, ప్రసూతీలు, చిన్న పిల్లల వైద్య చికిత్సలు, న్యూరాలజీ, న్యూరో సర్జరీలకు సంబంధించిన సేవలు ప్రారంభమైనట్లు ఆమె వెల్లడించారు. ఈ నేప థ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా అర్హు లైన వారు ఈ వైద్య సేవలను ఉపయోగించుకోవచ్చని డాక్టర్ జ్యోతి తెలిపారు.

# మాజీ మంత్రి సబితారెడ్డిని కలిసిన బండ్లగూడ బిఆర్ఎస్ నేతలు

**- పార్టీ పటిష్టత కోసం పని చేయాలని సూచించిన సబితారెడ్డి**



మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బిఆర్ఎస్ ఇంచార్జి కార్తిక్ రెడ్డిలను కలిసిన బండ్లగూడ కార్పోరేటర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ నేత నాగరాజులు.

**నార్సింగి, ఆగస్టు 14 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నేత, కార్పోరేటర్ ఆర్.మాలతి భర్త నాగరాజు, కార్పోరేటర్ రవీందర్‌రెడ్డిలు బుధవారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి పి.కార్తిక్‌రెడ్డిలను కలిశారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులకు మేము పూర్తి అండగా నిలుస్తామని, నాయకులు పోయినా కొత్త వారిని నాయకులుగా మార్చే శక్తి బిఆర్ఎస్‌కు ఉందని తెలిపారు. అధికారం కోసం పార్టీలు మారకుండా, బిఆర్ఎస్ పార్టీ మీపై ఉంచిన నమ్మకంను వమ్ము చేయకుండా పార్టీలోనే ఉన్న నాయకులు, కార్యకర్తలకు రాబోయే కాలంలో మంచి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పది నెలలవుతున్నా హామీల అమలులో చెతికిల పడిందన్నారు. ఉద్యోగులు, యువకులు, మహిళలు, కార్మికులు, కర్షకులు,నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలు కాంగ్రెస్ పార్టీపై గుర్రుగా ఉన్నాయన్నారు. వచ్చే సర్పంచ్, ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పుంజుకుంటుందని, ప్రజలంతా కారు గుర్తుపైనే భారీ ఎత్తున ఓట్లేసి గెలిపించుకుంటారన్న విశ్వాసం రోజు రోజుకు పెరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ఆదేశించే కార్యక్రమాలను బండ్లగూడ కార్పోరేషన్‌లో విజయవంతం చేయాలని సబితారెడ్డి, కార్తిక్‌రెడ్డిలు సూచించారు. కారు గుర్తుపై మేము ఎన్నికల్లో గెలుపొందామని, పార్టీ మాపై పెట్టుకున్న నమ్మకంను వమ్ము చేయలేమని, పార్టీలోనే ఉంటామని, పార్టీ పటిష్టత కోసం అహర్నిషలు కష్టపడుతామని, సబితారెడ్డి మాటలు మాకు కొండంత బలాన్ని ఇచ్చాయని నాగరాజు, రవీందర్‌రెడ్డిలు తెలిపారు.

# 18న సిఎం రేవంత్‌రెడ్డికి అభినందన సభ



ప్రెస్‌క్లబ్‌లో వివరాలు వెల్లడిస్తున్న నాగరాజు, రఘురామరాజు, వెంకటేశ్వరరాజు తదితరులు

**-క్షత్రియ సేవా సమితి అధ్యక్షులు పర్చోర్ల నాగరాజు**

**హైదరాబాద్, ఆగస్టు 14,ప్రభాతవార్త:**

క్షత్రియ సేవా సమితి (తెలంగాణ -ఏపీ )ఆధ్వర్యంలో ఈనెల 18న గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియంలో సిఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షులు పర్చోర్ల నాగరాజు తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షత్రియ సామాజిక వర్గంలో 70శాతం పేదలు ఉన్నారని వారి అభ్యున్నతికొరకు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పనిచేస్తున్నామన్నారు. అందులో భాగంగానే తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి తమ బాధలను విన్నవించగా తాము చేసిన రెండు వినతులను విని కచ్చితంగా చేస్తామని హామీ ఇచ్చామని తెలిపారు. అందులో ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు పేరు మీద క్షత్రియ భవనానికి స్థలం కేటాయించడం, తెలంగాణలో అన్ని కులాలకు ఏర్పాటు చేసినవిధంగానే క్షత్రియులకు కూడా క్షత్రియ కార్పోరేషన్ ఏర్పాటు అంశాలు ఉన్నాయని అన్నారు. దాంట్లో భాగంగానే ఆగస్టు 18న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్షత్రియ సమాజం ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశామని అదేవేదికమీద ఈరెండు అంశాలపై సిఎం ప్రకటన చేసే అవకాశం ఉందని తెలిపారు. దీనికి క్షత్రియ సమాజికవర్గానికి చెందిన సినీప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈసమావేశంలో ఉపాధ్యక్షులు రఘురామరాజు, కోశాధికారి వెంకటేశ్వరాజు, భూపతిరాజు, రాజేంద్రరాజు, రామకృష్ణ రాజు, జగపతిరాజు, గడిరాజు, మూర్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



బండ్లగూడ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న గూంజ్ సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ నేత సురేష్‌గౌడ్‌లు.

**నార్సింగి, ఆగస్టు 14 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు బుధవారం గూంజ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ పాఠశాలలోని పేద విద్యార్థులకు చేయూతనివ్వాలని కాంగ్రెస్ నేత గోకరి సురేష్‌గౌడ్ గూంజ్ సంస్థను కోరగా వారు ముందుకు వచ్చి పాఠశాలలోని విద్యార్థులందరికి ఉచితంగా నోటు పుస్తకాలు, బ్యాగులు, కంపాక్స్‌లు, సబ్బులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత సురేష్‌గౌడ్ మాట్లాడుతూ పేద విద్యార్థులను చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చిన సంస్థకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. అనంతరం సంస్థ ప్రతినిధి పారితోష్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేసిన సహాయంలో అనంతమైన సంతృప్తి లభిస్తుందన్నారు. తీసుకోవడం కన్నా ఇవ్వడంలోనే అనంతమైన సంతోషం కలుగుతుందన్నారు.కార్యక్రమంలో నాయకులు రాజు,ప్రవీణ్‌గౌడ్, కుమార్, భాస్కర్, ప్రధానోపాధ్యాయురాలు సత్యమ్మ పాల్గొన్నారు.

## ఉత్తమ గాయకుడు గోవిందరావు



**చిక్కడపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:** వయస్సుతో సంబంధం లేదు, పాటలు పాడాలనే ఆసక్తి ఉంటే చాలు స్వర గాయకుడు గోవిందరావు వారికి శిక్షణ ఇచ్చి వేదికపై పాడించగలరు. బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో స్వరగోవిందం సంస్థ అధినేత టి.గోవిందరావు నిర్వహణలో 'కొండ గాలి తిరిగింది గుండె ఊసులాడింది-గోదావరి వరదలాగ కోరిక చెలరేగింది ఆ' పేరుతో తెలుగు-హిందీ సినీసంగీత విభావరి జరిగింది. అరవై ఏళ్ళ సిహెచ్.జలజ ఘంటసాల గానం చేసిన 'గీతా శ్లోకాలు' రాగబద్ధంగా గోవిందరావు సంగీత సారధ్యంలో ఆలపించారు. గాయనీమణులు వి.శశికళా స్వామి, ఆర్.శైలజ శ్రీనివాస్, లక్ష్మీదేవి, సరోజ, స్వరాజ్య లక్ష్మి, పద్మావతి, శైలజ, వాణి, గంటి రామకృష్ణ, గంటి శైలజ, ఎల్.రామగోపాల్, ఎ.రామ్‌దాస్, కె.దయాకర్‌తో పాటు ఘంటసాల సహ ప్రముఖ గాయకులు పాడిన పాటలను పాడి శ్రోతలను అలరించారు. ప్రముఖ గాయకుడు, స్వరకిన్నెర చింతలపూడి త్రినాథరావు, సినీనేపథ్య గాయకుడు చంద్రతేజ, గాయకుడు అబ్దుల్ అజీజ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని గాయనీ గాయకులను అభినందించారు. గోవిందరావు వర్ధమాన గాయనీ గాయకులకు అత్యద్భుతంగా పాటలు పాడటానికి ఉత్తమ శిక్షణ ఇస్తూ కళాకారులుగా రూపొందించడం విశేషమని ప్రశంసించారు.

## కవి సీతారామ్‌కు దేవులపల్లి రామానుజరావు పురస్కారం

**నాంపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త :** తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రతీ సంవత్సరం ప్రదానం చేసే ప్రతిష్ఠాత్మక డా. దేవులపల్లి రామానుజరావు పురస్కారాన్ని ఈ సంవత్సరం ప్రముఖ కవి, విమర్శకుడు డా. ఆర్.సీతారామ్‌కు ప్రదానం చేయనున్నట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య మీడియాకు తెలిపారు. సీతారామ్ ఇదిగో ఇక్కడిదాకే; సన్నాఫ్ మాణిక్యం; కుప్పం కవితలు వంటి కవితా సంపుటాలు, అదేపుట మొదలైన విమర్శ వ్యాససంపుటాలు, పరిశోధన గ్రంథాలు వెలువరించారని అన్నారు. ప్రస్తుతం ఖమ్మం ఎస్సార్ అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నట్లు, గతంలో తెలంగాణ ప్రభుత్వం నుండి కాళోజీ పురస్కారం అందుకున్నట్లు వివరించారు. ఈ నెల 24 శనివారం డా. దేవులపల్లి రామానుజరావు 107వ జయంతిని పురస్కరించుకొని సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగే సభలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కవి ఆర్.సీతారామ్‌ను ఘనంగా సత్కరించి పురస్కారం కింద 25 వేల రూపాయల నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక, శాలువాతో సన్మానిస్తారని డా. జె.చెన్నయ్య పేర్కొన్నారు.

## రాష్ట్ర క్యాబినెట్‌లో లంబాడీలకు అవకాశం కల్పించాలి

**గిరిజన విద్యార్థి సంఘం జాతీయ కమిటీ డిమాండ్**



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఇంద్రల్ రాథోడ్, వెంకట్ బంజారా తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 14,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో దాదాపు 40లక్షల మంది లంబాడీలకు మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం జాతీయ కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గిరిజన విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు ఇంద్రల్ రాథోడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ బంజారాలు మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయితీలుగా మార్చగానే సరిపోదని ప్రతిగ్రామ పంచాయితీకి ఐదుకోట్ల నిధులు కూడా కేటాయించ్చాన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే రాష్ట్రంలో విద్యాసంస్థలల్లో ఆధ్రపెట్టుబడిదారీ విధానం వల్ల ఎస్సీ,ఎస్టీ ,విద్యార్థులు తమ ప్రాణాలు కోల్పోతున్నారని ,వెంటనే ఇలాంటి కార్పొరేట్ విద్యాంస్థల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఎం రేవంత్‌రెడ్డి ఇంటిని, కార్పొరేట్ విద్యాసంస్థలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈసందర్భంగా జాతీయ కమిటీ, రాష్ట్ర కమిటీని ప్రకటించారు. జాతీయ కమిటీ గౌరవ అధ్యక్షులుగా మోతిలాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకట్‌బంజారా, ప్రధాన కార్యదర్శిలోకేష్ నాయక్, జాతీయ కన్వీనర్ -రాజ్‌కుమార్, జాతీయ ఉపాధ్యక్షులుగా మహేందర్ నాయక్, బాలాజీ నాయక్ పేర్లను ప్రటించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా వడిత్య రమేష్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డాన్ శ్రీనునాయక్, రాష్ట్ర ఇంచార్జ్ రోహిత్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌నాయక్, రవీందర్ ,భాస్కర్, ఉపాధ్యక్షులుగా వినోద్‌నాయక్, లక్ష్మణ్ పవార్, లక్ష్మణ్; రాష్ట్ర కార్యదర్శులు -భరత్, సుమన్, జైరాం, కోట్యానాయక్ పేర్లను ప్రకటించారు.

## వైభవంగా మెగాస్టార్ చిరంజీవి ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పొత్తూరిరంగారావు, రవికుమార్, శ్రీదేవి తదితర అతిథులు

**నాంపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త :** ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళాదర్బార్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రముఖ సినీనటుడు, రాజకీయ నాయకుడు మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలను ఎలివెట్స్ ఎలైట్ స్టూడియో, హిమాయత్‌నగర్‌లో నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు కళాసామ్రాట్ పొత్తూరి రంగారావు తెలిపారు. ఈ నెల 22 గురువారం రాత్రి 6గంటల జరిగే ఈ వేడుకలలో ముఖ్యఅతిథులుగా చేతులమీదుగా ప్రముఖులు జి.వి.నారాయణ, జయలలిత, డా. ఎ.నరేంద్రకుమార్, సురేఖమూర్తి, శశికళ, శీలం రమణ ప్రవీణ్‌కుమార్‌లను ఘనంగా సన్మానించి మెగాస్టార్ ప్రతిభా పురస్కారాలను అందజేయనున్నట్లు మీడియాకు తెలిపారు. సభకుముందు జంటనగరాల ప్రముఖ గాయనీ గాయకులచే చిరంజీవి నటించిన సినిమాల్లోని సినీగీతాలతో సంగీత విభావరి వీనులవిందు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం మధ్యాహ్నం ప్రముఖ వర్ధమాన గాయకులు రవికుమార్, దిల్లు, పొత్తూరి రంగారావు, శ్రీదేవి, ఇందునయన, అనూషలు ఆవిష్కరించారు.

## ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు తనిఖీ

**జీడిమెట్ల, ఆగస్టు 14, ప్రభాతవార్త**

కాలనీలో నిబంధలనకు వ్యతిరేకమైన ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలను బుధవారం అధికారులు పరిశీలించారు. మల్లంపేట్ సర్వే నెంబర్ 170/1లో అక్రమ అనుమతులతో లక్ష్మీ శ్రీనివాస కన్స్ట్రక్షన్‌ను, చెవురు నందు ఏడు విల్లాల అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. మల్లంపేట నుండి బాచుపల్లి రెడ్డి ల్యాబ్ వరకి మాస్టర్ ప్లాన్‌లో 100 ఫీట్ల రోడ్డుని మల్లంపేట వాసులు ఆంజనేయులు ముదిరాజ్ ఫిర్యాదు మేరకు పరిశీలించడం జరిగింది. డి.పోచంపల్లి నందు కుడికుంట చెరువులో అక్రమ నిర్మాణాన్ని పరిశీలించారు.కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇరిగేషన్ నాయకులు,పాల్గొన్నారు.

# కులగణనపై పోరాటానికి సిద్ధమన్న కాంగ్రెస్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**-బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్**



ప్రసంగిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్,చిత్రంలో బీసీ కులసంఘాల జేఏసీ కన్వీనర్ బాలగౌని బాలరాజ్‌గౌడ్

**చిక్కడపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:**

దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణనంలో సమగ్ర కులగణన చేపట్టాలని ప్రధాన డిమండ్‌తో దేశవ్యాప్తంగా 29రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ తరపున పర్యటించి కులగనన సాధనకై దేశవ్యాప్తంగా జాతీయ స్థాయిలో ఉద్యమిస్తామని నిన్న ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ పిసిసి, ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయం తీసుకోవడాన్ని తాము సంపూర్ణంగా స్వాగతిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం చిక్కడపలల్లిలో బీసీ కులసంఘాల జేఏసీ కన్వీనర్ బాలగౌని బాలరాజ్‌గౌడ్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడారు. పిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ సిఎంలతో జరిగిన అత్యున్నత సమావేశంలో దేశవ్యాప్త సమగ్ర కులగణన కోసం అన్ని రాష్ట్రాల్లో పర్యటించి దేశవ్యాప్తంగా కులగణన ఉద్యమాన్ని ఉదృతం చేయాలని తీసుకున్నట్లు ప్రకటించడం హర్షణీయమన్నారు. బీసీలు చేస్తున్న పోరాటాలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ కూడా ముందుకు రావడం శుభపరిణామం అని ఇందుకు రాహుల్ గాంధీ చొరవ తీసుకుని కులగణనే ప్రధాన ఎజెండాగా ఒక జాతీయ పార్టీ ఉద్యమాన్ని ఎంచుకోవడం మంచి పరిణామం అని అన్నారు. రాష్ట్రంలో ఒక ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమగ్ర కులగణన చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ కుల సంఘాలజేఏసీ కన్వీనర్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీ కులగణనపై మొదటి నుంచి సానుకూలంగాఉన్నారని అన్నారు. ఒక అడుగు ముందుకేసి దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని పేర్కొనడం శుభపరిణామం అని, రాహుల్‌గాంధీ ఆదేశాలతో రాష్ట్ర కాంగ్రెస్‌లో కదలిక వచ్చి వెంటనే ప్రారంభించి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, లేనిపక్షంలో బీసీలందరిని కలుపుకుని పెద్దఎతునతన ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అయిలి వెంకన్నగౌడ్, ఎలికట్టే విజయ కుమార్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ అధ్యక్షుడు మాదేశి రాజేందర్,బాలగౌని వెంకటేశ్, ఇంద్రం రజక పాల్గొన్నారు.

# యువతలో జాతీయ సమైక్యతను పెంపొందించాలి

**-రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య**



తిరంగ ర్యాలీలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, రామకృష్ణ, నీలం వెంకటేష్ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 14,ప్రభాతవార్త:**

దేశయువతలో జాతీయ సమైక్యతను పెంపొందించాలని ..స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రలను వారికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు మంగళవారం తెలంగాణ బిసివిద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాద్ బర్కత్‌పురా చౌరస్తాలో తిరంగ్ ర్యాలీ నిర్వహించగా దీనికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులతో కలిసి భారత్‌మాతాకు జై, జైజవాన్ జైకిసాన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీపైకి దేశ సమగ్రత ,ఐక్యత అంటూ మాట్లాడుతున్నారని కానీ అందరినీ సమానంగా చూడటం లేదని విమర్శించారు. ఆదాని, అంబానీలకు లబ్ధిచేకూరుస్తూ దేశసంపదను ఉత్పత్తి చేస్తున్న ఎస్సీ,ఎస్టీ బిసిలను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. అందిరికీ సమన్యాయం చేయాల్సిన పాలకులు వివక్ష చూపడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా బిసి వ్యతిరేక విధానాన్ని వీడాలని చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు, ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏరానపటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్, సతీష్, ఉదయ్ నేత, పృథ్వీగౌడ్, జయంతి తదితరులు పాల్గొన్నారు.

# జీవితాంతం తల్లిదండ్రులపట్ల కృతజ్ఞతతో ఉండాలి

**-రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ**



పురస్కారగ్రహీత విజయలక్ష్మితో మామిడి హరికృష్ణ, ఓలేటి, వెలుదండ, హైమవతి భీమన్న తదితర అతిథులు

**రవీంద్రభారతి, ఆగస్టు 14 ప్రభాతవార్త :**

ప్రతీఒక్కరూ తమను కనిపెంచిన తల్లిదండ్రులపట్ల కలకాలం కృజ్ఞతతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతి కశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ అన్నారు. వారు కనుమరుగైపోయినా వారి పేరిట చేసే సత్కార్యాలు సమాజంలో శాశ్వతంగా నిలిపి ఉంచుతాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో భీమన్న సాహితీనిధి, కళానిలయం సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ రచయిత్రి, ఉత్తమ ఉపాధ్యాయిని హైమవతీ భీమన్న జన్మదినం సందర్భంగా తల్లిదండ్రుల స్మారకార్థం డా. ఓలేటి పార్వతీశం సభాధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. మామిడి హరికృష్ణ విశిష్ట అతిథులు డా. వెలుదండ నిత్యానందరావు, టి.గౌరీశంకర్, పురస్కార ప్రదాత ప్రముఖ రచయిత్రి హైమవతి భీమన్న, సంస్థ అధ్యక్ష వ్యవస్థాపక కార్యదర్శి ఎ.పుష్పలత, ఎ.సురేందర్ తదితరులతో కలిసి ప్రముఖ రచయిత్రి, వైద్యురాలు డా. ఆలూరి విజయలక్ష్మిని ఘనంగా సత్కరించి కొత్తూరి వెంకటలక్ష్మి, సుబ్బయ్య దీక్షితులు పురస్కారం, పురస్కారంతోపాటు 5116 రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విజయలక్ష్మి వైద్యవృత్తిలో మానవీయ కోణంలో సేవలందిస్తూ అక్షరసేద్యంలో విలువలకు ప్రాధాన్యమిస్తున్న ఉత్తమ రచయిత్రి అని కొనియాడారు. భారత మహిళా శిరోమణి, సేవాభారతి, స్త్రీశక్తి, భానుమతి, మథర్ థెరిస్సా, గ్లోబల్‌పీస్ అవార్డుల గ్రహీత, ఇందిరాగాంధీ జాతీయ పురస్కార గ్రహీత హైమవతి భీమన్న మాట్లాడుతూ గత 21 సంవత్సరాలు కవులు, రచయితలకు నిర్విరామంగా తన తల్లిదండ్రుల పేరున అందిస్తున్న ఈ పురస్కారాన్ని 2024కుగాను డా. ఆలూరి విజయలక్ష్మిని ఎంపిక చేసినట్లు వివరించి విజయలక్ష్మిని ఎంతగానో అభినందించారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



స్మారక దిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఈటెల రాజేందర్ తదితరులు

**మన్సూరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త :** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర ఆదేశాల మేరకు... ఆగస్టు 14న విభజన గాయాల స్మారక దినం' కార్యక్రమాన్ని రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో మన్సూరాబాద్‌లోని ఎంఆ రెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ విభజన సమయంలో ప్రజలు పడ్డ బాధలను గుర్తు చేసుకుంటూ ఏటా ఆగస్టు 14వ తేదీని (పాకిస్థాన్ ఏర్పడిన రోజు) 'విభజన విషాద స్మృతి దినం'గా జరుపుకుంటామని తెలిపారు. ఓ వైపు దేశానికి స్వాతంత్ర్యం దక్కగా, మరోవైపు హింసాత్మకమైన దేశ విభజన బాధలు లక్షల మంది భారతీయులపై శాశ్వత మచ్చలుగా మిగిలిపోయాయి. దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొనే సమయంలో హింసోన్మాదానికి బలైన మాతృదేశ బిడ్డలకు జాతి యావత్తు వందనం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నరసింహరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు కళ్లెం రవీందర్‌రెడ్డి, బల్ద అశోక్, రాఘవేందర్‌రావు, రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# బాలాపూర్ హత్యాకాండలో కిరాయి హంతకులు అరెస్ట్




సీజ్ చేసిన మారణాయుధాలతో కమిషనర్ సుధీర్‌బాబు

**హైదరాబాద్, ఆగస్టు14, ప్రభాతవార్త:**

బాలాపూర్‌లోని రియలెస్టేట్ వ్యాపారి ఖాజా రియాజుద్దీన్(36) దారుణ హత్యలో 11మంది నిందితుల్లో 8 మందిని ఎస్ఓటీ, ఐటీ సెల్ పోలీసులతో కలిసి బాలాపూర్ పోలీసులు మంగళవారం రాత్రి అరెస్ట్ చేశారు. రాచకొండ కమీషనర్ జి.సుధీర్‌బాబు ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పోలీసు బృందాలు నిందితులను కిరాయి హంతకులైన షేక్ మహమ్మద్ హమీద్(56), మహమ్మద్ సలీమ్(32), మహమ్మద్ సుల్తాన్(36), మహమ్మద్ గౌస్(28), మహమ్మద్ ఇస్మాయిల్(25), అహ్మద్(24), సయ్యద్ ఇనాయతుల్లా(44), తాఫీక్ ఖాన్(37)లుగా గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం, మీర్‌పేట పరిధిలో జరిగిన ఒక వాటర్ ప్లాంట్ ఆస్తి గొడవల్లో మృతుడు రియాజ్ వర్గం వాళ్ళు, నిందితుడు హమీద్ వర్గం వాళ్ళకూ ఒకే డాక్యుమెంట్లు కలిగి ఉండడంతో వివాదం చోటుచేసుకుని రియాజ్ హత్యకు దారి తీసింది. 5 రోజుల ముందు బాలాపూర్ ప్రాంతంలో ఆర్‌సీఐ రోడ్డు వద్ద ద్విచక్ర వాహనంపై వస్తున్న రిజాజ్‌ను కారుతో ఢీకొట్టిన నిందితులు, కింద పడిన అతడిపై విచక్షణా రహితంగా దాడి చేశారు. కొబ్బరిబొండాం నరికే కత్తితో నిందితుడి ముఖంపై వేటు వేసి తీవ్రంగా గాయపరిచారు. అనంతరం దేశీ తుపాకీతో అతడిపై కాల్పులు జరిపి, గాయాలపై కారం జల్లి గొడ్డళ్ళతో దాడికి తెగబడ్డారు. బహిరంగంగా హత్య చేస్తే తమ పరపతి పెరుగుతుందని భావించిన నిందితులు నడి రోడ్డుపై కిరాతకంగా హత్య చేశారు.ఆ సమయంలో మృతుడి సోదరుడు ఖాజా సిరాజుద్దీన్(40) వ్యాపార లావాదేవీ నిమిత్తం ఎల్బీనగర్ నుంచి ఆర్‌సీఐ మల్లాపూర్ రోడ్డు వైపు కారులో వస్తుండగా, జనం మూగి ఉండడంతో ఏంజరిగిందో తెలుసుకునే క్రమంలో తన తమ్ముడు రియాజుద్దీన్ హత్యకు గురై విగతజీవిగా పడున్నట్లు గుర్తించాడు. తక్షణమే తీవ్ర గాయాలతో ఉన్న రియాజ్‌ను ఓవైసీ ఆసుపత్రికి తరలించగా, అతడు తలలో గొడ్డలి దిగడంతో మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ మేరకు గత శుక్రవారం సిరాజుద్దీన్ బాలాపూర్ పోలీసులను ఆశ్రయించగా, బాధితుడి ఫిర్యాదు మేరకు ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగి, నిందితులను కిరాయి హంతకులుగా గుర్తించారు. రియాజ్‌ను చంపేందుకు ప్రధాన నిందితుడు హమీద్ రూ.13లక్షలకు 11 మందితో కిరాయి మాట్లాడి, రూ.2.5 లక్షలు అడ్వాన్స్ ఇచ్చినట్లుగా దర్యాప్తులో తేలింది. పక్కా పథకం ప్రకారం చేసిన ఈ హత్య కోసం రెండు కార్లను తొలుత ఒక ట్రావెల్ ఏజెన్సీ నుంచి అద్దెకు తీసుకున్నారు. లక్నో నుంచి దేశీయ తుపాకీని తెప్పించిన నిందితులు, మృతుడు రియాజ్‌పై ముందునుంచీ రెక్కీ వేసి, అతడిని చంపేందుకు 15 రోజుల ముందే మొయినాబాద్ రోడ్డు సైడ్ మార్కెట్‌లో రెండు గొడ్డళ్ళు, ఒక కొబ్బరిబొండాం కత్తిని కొనుగోలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. హత్య అనంతరం నిందితులకు బెయిల్ ఏర్పాటుకై తమలో ఒకడికి రూ.2లక్షలు ముందుగానే చెల్లించినట్లు చెప్పారు. ఘటనానంతరం బాకీ డబ్బును తీసుకొనేందుకు నిందితులు యాచారం ప్రాంతంలోని మేడిపల్లిలో ఉన్న ప్రధాన నిందితుడు షేక్ మహమ్మద్ హమీద్ సన్నిహితుడి ఇంటికి చేరుకుని, అప్పటికే నిఘా వేసిన పోలీసు బృందాలకు పట్టుబడ్డారు. ఘటన అనంతరం పోలీసులు మల్లాపూర్ సిసి కెమెరాలు పరిశీలించి, ఇతర సాంకేతిక ఆధారాలతో, పక్కా సమాచారంతో నిందితులను కనుగొన్నారు. వారిని అరెస్ట్ చేసిన తక్షణమే బాలాపూర్ స్టేషన్‌కు తరలించారు. నిందితుల నుంచి రెండు క్యాట్రిడ్జ్‌లగల దేశీయ తుపాకీని, రెండు గొడ్డళ్ళను, ఒక కొబ్బరిబొండాం కత్తిని, ఒక కారునీ, రూ.4.3లక్షలను, 6సెల్‌ఫోన్లను, స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను రిమాండుకు తరలించారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## కళ్యాణలక్ష్మి నిధులను వెంటనే విడుదల చేయాలి

**కొండపాక, ఆగస్టు 14, ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కళ్యాణలక్ష్మి నిధులు విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షుడు నూనె కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం దుద్దెడలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా ఇచ్చి మాటను నిలబెట్టుకోవడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో మాజీ సిఎం కెసిఆర్ ఇచ్చిన లక్ష రూపాయాలతోపాటు అదనంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తులం బంగారం ఇస్తామని హామి ఇచ్చి మాట తప్పుతున్నారని దుయ్యబట్టారు. అదనంగా తులం బంగారం మటేమోగాని గత ప్రభుత్వ ఇచ్చినట్లుగానైన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాటను తప్పించుకివడంలో కాంగ్రెస్‌కు పెట్టింది పేరాని విమర్శించారు. ఇప్పటికైనా వెంటనే నిధులు విడుదల చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎం డి మగ్దుమ్, కెమ్మసారం సంతోష్, పల్లె బాబు, నవీన్, చందు, రాకేష్‌గౌడ్, పబ్బోజు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులు కల్పించాలి



భోజన విరామ సమయంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తంచేస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త:** ఆదర్శ పాఠశాలలోని అర్హులైన ఉపాధ్యాయులకు ప్రభుత్వ పదోన్నతులు కల్పించాలని చిన్నశంకరంపేట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి కోరారు. బుధవారం పాఠశాలలో భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. జీతాలు సమయానికి రాక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, 11 సంవత్సరాలుగా బదిలీలు చేపట్టలేదని, దూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసాలు పడుతూ పాఠశాలకు చేరుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. కనీసం జీతాలైన సమయానికి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరిముల్లా, సాయిచరణ్, స్రవంతి, రాజశ్రీ, సిదేష్, ప్రభాకర్‌రెడ్డి, సంజీవ్‌కుమార్, నర్సింలు పాల్గొన్నారు.

## ముగిసిన శిక్షణ తరగతులు



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులు

**నర్సాపూర్ రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** వినూత్న ఆలోచనలు–సృజనాత్మక పెంపొందింపు అనే అశంపై శ్రీ విష్ణు ఇంజనీరింగ్ మహిళా కళాశాల భీమవరం వారు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిసినట్లు ప్రిన్సిపల్ జామి అన్నారు. వినూత్న ఆలోచనలు–సృజనాత్మక పెంపోందింపు అనే కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఈ నెల 12,13,14వ తేదిలలో ఈ శిక్షణ తరగతులను నిర్వహించినట్లు వారు తెలిపారు. విద్యార్థులకు వివిధ ఉపకరణాలను అందించి, ప్రోఫెసర్‌లు సుబ్బారావు, రాముల పర్యవేక్షణలో స్వయంగా వివిధ నమూనాలను తయారు చేయించి వారిలో సృజనను పెంపోందించారు. మూడు రోజుల శిక్షణ అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ జామి, వైస్ ప్రిన్సిపల్ విశ్వనాథ్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు లక్ష్మీకాంత్‌ల సమక్షంలో 8వ తరగతి విద్యార్థులకు ధృవ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## గుంతలుపడిన రోడ్డుకు మరమ్మతులు



గుంతలు పడిన రోడ్డును చదును చేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, ఆగస్టు 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గూడెం గ్రామం నుంచ ఇల్లంతకుంట మండలానికి రైతులు, తమ పొలాల వద్దకు వెళ్లేందుకు అనువుగా ఉన్న మట్టి రోడ్డు ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడంతో ప్రయాణాలకు ఇబ్బందిగా మారిందని ఎమ్మెల్యే డా॥కవ్వంపల్లి సత్యనారాయణకు తెలపడంతో బుధవారం స్థానిక నాయకుల సహకారంతో రోడ్డుపై గుంతలను పూడ్చి ప్రయాణాలకు అణువుగా మరమ్మతులు చేయడంతో గూడెం గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, బోనాల ఐలయ్య, గూడెల్లి శ్రీకాంత్, గూడెల్లి శ్రీనివాస్, అంబటి రాజిరెడ్డి, ఎలుక రామస్వామి, గూడెల్లి అనిల్ ఉన్నారు.

## బొట్టు చంద్రం మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### -మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

**గజ్వేల్, ఆగస్టు 14 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం బెజుగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొట్టు చంద్రం అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిటుకుల శివారెడ్డితో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ బొట్టు చంద్రం కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని, చంద్రం మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. వారితో పాటు కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మతీన్, నక్క రాములుగౌడ్, సురేష్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**తొగుట, ఆగస్టు 14, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కన్గల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతిరెడ్డి మృతి చెందడం పార్టీకి తీరని లోటని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల తిరుపతిరెడ్డి మరణించడంతో ఆయన బుధవారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరవలేనివన్నారు. అయన వెంట పార్టీ నాయకులు లతనరేందర్‌రెడ్డి, అక్కం స్వామి, భూపాల్‌రెడ్డి, బాషీర్, అంజిరెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# కొడంగల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి



కొడంగల్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న తిరుపతిరెడ్డి

**కొడంగల్, అగష్టు 14ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తు రాష్ట్రంలోనే కొడంగల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంబోత్సవాలు చేశారు. కొడంగల్ మండలంలోని పాటుమీదిపల్లిలో, టేకుల్‌కోడ్, హుస్సేన్‌పూర్ గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. అలాగే కొడంగల్ పాఠశాల భవనంకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో తిరుపతిరెడ్డి మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. ఓ పక్క అభివృద్ధి మరోపక్క సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. కొడంగల్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. విద్య, వైద్య, సాగునీరు. త్రాగునీరు, రోడ్ల అభివృద్ధికి అధికా ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా కొడంగల్ మెడికల్, నర్సింగ్, వెటర్నరీ కళాశాలలతో పాటు కోస్గీలో ఇంజనీరింగ్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, మద్దూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ మండలాలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంజూరీ చేసినట్లు తెలిపారు. అంతేగాక కొడంగల్ నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు గాను కొడంగల్–నారాయణపేట్ ఎత్తిపోథ ల పథకం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే కృష్ణ- వికారాబాద్ రైల్వేలైన్ సర్వేపనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్, మున్సిపల్ వైస్‌చైర్మేన్ ఉషారాజేందర్, పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, మాజీ జడ్పీటీసీ ఏన్గుల భాస్కర్, కొడంగల్ నయ్యూం, చిట్లపల్లి మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, అనంద్‌రెడ్డి, సాయిలు, అంబయ్యగౌడ్, పాండు, ఆసీఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

### కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి



విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న లీలా లక్ష్మారెడ్డి

**కడ్తాల్, ఆగష్టు 14 ప్రభాతవార్త :** సికిందరాబాద్ కస్తూర్బా గాంధీ డిగ్రీ, పిజి కళాశాలలో బుధవారం వనవాటిక (ఎన్విర్నమెంటల్ క్లబ్) ఆధ్వర్యంలో కళాశాల ప్రధాన అధ్యాపకులు డా. రాజశ్రీ, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని వృక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. వన మహోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు ఔషధమొక్కలు కళాశాల ప్రాంగణంలో నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వ్యాపారవేత్త కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మొక్కల పరిరక్షణ గురించి ఆవశ్యత విద్యార్థులకు వివరించారు.

## హాస్టల్ విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



సభ్యత్వ నమోదు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**షాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** షాబాద్ మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ ఉన్నటువంటి హాస్టల్ విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్‌కుమార్ అన్నారు. బుధవారం సాయంకాలం వేళ ఎస్సీ హాస్టల్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులో కలిసి ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ సభ్యత్వం నమోదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... హాస్టల్ విద్యార్థులకు మిస్ కాస్మెటిక్ చార్జీలు పెంచక్కాపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎస్సీ హాస్టల్ అధ్యక్షుడిగా సాయితేజ, కార్యదర్శి చెన్నయ్య, ఉపాధ్యక్షుడు గణేష్, సహాయ కార్యదర్శి కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయిగణేష్, తబ్రేష్, రహమత్‌ఖాన్, ప్రశాంత్, కార్తీక్, శంకర్, లోకేష్, కిరణ్, విద్యార్థులు ఉన్నారు.

## వ్యక్తిగత ప్రయోజనాలకన్నా పార్టీ ప్రయోజనాలే మిన్న : ఎమ్మెల్యే శంకర్



నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తీరుస్తూ కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం దక్కుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో షాద్‌నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలంటే ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని, ప్రజల యొక్క సమస్యలను తీరుస్తేనే వారి యొక్క ఆదరాభిమానాలు చూరగొంటామని తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలు ముఖ్యమని, పార్టీ శ్రేయస్సుకోసం పాటుపడే ప్రతి కార్యకర్తకు నామినేటెడ్ పదవుల్లో లేదా కౌన్సిలర్‌గా ఏదో ఒక రూపంలో అవకాశం కల్పిస్తామని తెలిపారు. షాద్‌నగర్ టౌన్‌కు సంబంధించి ఒక కమిటీని వేసుకొని ప్రతి వార్డును దర్శించి అక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతినెల సమన్వయ సమావేశాలు నిర్వహహిం చుకొని పార్టీ యొక్క బలోపతం గురించి చర్చించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకులు అగ్గనూరు విశ్వం, బాబర్ ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, రఘు నాయక్, బస్వం అప్ప, జమృద్‌ఖాన్, సర్వర్ పాష, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, అందె మోహన్, యాదగిరి, రాజేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ఖదీర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**కడ్తాల్, ఆగష్టు 14 ప్రభాతవార్త :** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు, ఎస్‌విఎస్ విద్యార్థులు, బిజెపి ఎస్టీ మోర్చా కార్యకర్తలతో కడ్తాల్ ఎస్టీ మోర్చా అధ్యక్షులు నేనావత్ ప్రేమ్‌కుమార్ నాయక్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమం కడ్తాల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి సినిమా థియేటర్ వరకు మళ్లీ సినిమా థియేటర్ నుంచి బస్టాండ్ కెనరా బ్యాంక్ వరకు ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు. ఎస్టీమోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా. కళ్యాణనాయక్, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా ఎస్టీ మోర్చా ఇంఛార్జి కేతావత్ భాస్కర్‌నాయక్, రంగారెడ్డి జిల్లా ఎస్టీమోర్చా అధ్యక్షులు బాణావత్ సాయిలాల్ నాయక్, బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కంటేకర్ భగీరథ, మాజీ ఎంపిపి వీరయ్య, జిల్లా రవిందర్‌రెడ్డి, యాదగిరి, మోర్చాల అధ్యక్షులు మాల శ్రీశైలంగౌడ్, శేఖర్, బిజెపి నాయకులు దోనదుల మహేష్, మల్లేష్, రాజు, వినోద్, శ్రీకాంత్, మధు, మల్లేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## తండాల అనుబంధ గ్రామాల్లో మూతపడుతున్న ప్రభుత్వ పాఠశాలలు



మూతపడునున్న బొల్లిగుట్ట తండా ప్రాథమిక పాఠశాల

**యాచారం ఆగస్టు14, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మారుమూల తండాలు అనుబంధ గ్రామాలో ఉన్న ప్రాథమిక పాఠశాలలన్ని మూత పడబోతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలందరికి ఉచిత ప్రాథమిక విద్య అందాలని ఆదేశాలు జారీ చేస్తూ ప్రణాలిక చేపడుతుంటే సంబంధిత విద్యాశాఖ మండలాధికారి నిర్లక్ష్య వైఖరితో ఉన్నట్లు తెలుస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. మారుమూల గ్రామంలోని తండాలలో గ్రామ పంచాయతీల అనుబంధాల గ్రామాలలో ఉపాధ్యాయులు ఒకరు ఉండడంతో వారు పనిచేయడానికి అయిష్టతతో ఉన్నారని తెలుస్తుంది. ఒక్కరే ఉపాధ్యాయులు ఉంటే మా పిల్లలకు బోధనలు సరిగా ఉండవని భావించిన ఆయా గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నాట్లు పలువురు పేర్కొంటున్నారు. గతంలో ఆయా పాఠశాలలో ఇద్దరి టీచర్ ఉండి విద్యార్థులకు మెరుగైన బోధనలు చేపట్టి దాతల సాయంతో ప్రాథమిక అవసరాలను సమకూర్చి వారికి ప్రైవేటు పాఠశాలకు దీటుగా బోధనలు చేపట్టేవారని నేడు వారు బదిలీపై వెళ్లడంతో ఆయా గ్రామాలలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు అనాసక్తితో ఉండడంతో మూతపడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడంలో పాఠశాలల అభివృద్ధికి కుంటుపడిపోతుందంటున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రభుత్వ పాఠశాల పరిస్థితి మరి దిగజారిపోనుందని గుర్తు చేస్తున్నారు. ఇట్టి పరిస్థితులలో సర్పంచ్‌లు ఉండి ఉంటే ప్రభుత్వ పాఠశాల కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి మూతపడకుండా చేసేవారిని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మండల విద్యాధికారి 4 మండలాలకు ఒకరే ఉండడం వలన నేడు గ్రామాలలో ఉన్న మారుమూల ప్రాంతం పాఠశాలల వైపు కన్నెతినత చూడడం లేదని దీంతో రోజుకో పాఠశాల మూతపడే పరిస్థితి ఏర్పడిందని ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు మేల్కొని ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేసి మూతపడకుండా చేయాలని కోరుతున్నారు.

## మానవత్వం చాటుకున్న విఠ్యాల గ్రామస్థులు

### పేదరైతు కుటుంబానికి రూ.53 వేల ఆర్థిక సాయం



లింగం కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న గ్రామస్థులు

**షాద్‌నగర్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని విఠ్యాల గ్రామానికి చెందిన బోయ లింగానికి చెందిన రెండు పాడి ఆవులు అనారోగ్యం కారణంగా సోమవారము మృతి చెందాయి. రెక్కాడితే గానీ డొక్కాడని లింగం కుటుంబం పడి పరిశ్రమ మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తుంటాడు. దీంతో అనారోగ్యం కారణంగా ఆవులు మృతి చెందడం వల్ల వారి కుటుంబానికి ఆర్థికంగా తీవ్ర లోటు ఏర్పడింది. లింగం దంపతులకు బాసటగా ఆర్థిక సాయం చేసేందుకు స్థానిక నాయకులు నిలిచారు. గ్రామంలోన బోయ లింగంది నిరుపేద కుటుంబం. విషయం తెలుసుకున్న విఠ్యాల గ్రామస్థులు లింగం కుటుంబ సభ్యులకు రూ.53 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. పేద రైతు లింగం కుటుంబ సభ్యులను దాతలు ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బి. లింగం, పాల నర్సింలు, ఆర్. నాదమయ్య, ఎం.డి. ఇసాక్, శంకర్ నాయక్, చంద్రకాంత్, వెంకటేష్ గౌడ్, ఆర్ నర్సింలు, కె. పాపయ్య, ఆర్.మల్లేష్, ఎం.వెంకటేష్, ఎం. యాదయ్య, జి.నర్సింలు, జవాజీ శంకర్, ఆర్.విష్ణు, మెగ్యా నాయక్, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లిలో బంద్ ప్రశాంతం



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

**మర్పల్లి అగస్టు 13 ప్రభాతవార్త :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మిజెపి దాని అనుబంధ సంస్థలు ఇచ్చిన పిలుమేరకు బుధవారం నాడు మండల కేంద్రలో బంద్ ప్రశాంతంగా జరిగింది. మండల కేంద్రంలోని వ్యాపారవేతలు స్వచ్ఛం దంగా వ్యాపార సంస్థలను మూసివేశారు. బంద్‌కు మద్దతు ప్రకటించారు బిజెపి అనుబంధసంస్థలు తాసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారి నిరసనర్యాలీనిర్వహించారు. బంగ్లాదేశ్‌లోహిందువులపై జరుగుతున్న ప్రతి ఒక్క హిందువు ఖండిం చాలని జిల్లా నాయకులు మల్లేశ్‌యాదవ్ అన్నారు ఈసమావేశంలో నాయకులు రాజేందర్‌రెడ్డి, లక్ష్మణ్, మాదవరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, యాదవరెడ్డి శాంతప్పరాజెందర్ పలు అనుబంధ సంస్థలన నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో నిందితుడినిచూపుతున్న సీఐ వెంకటరాజాగౌడ్

## బంగారు గొలుసు చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

### రెండురోజుల్లో కేసును ఛేదించిన పోలీసులు

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 14, ప్రభాతవార్త :**

ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళ మెడలోనుండి బంగారు గొలుసును అపహరించిన వ్యక్తిని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు రామాయంపేట సీఐ వెంకటరాజాగౌడ్ తెలిపారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితున్ని ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. ఈనెల 12వ తేది సోమవారం నాడు రామాయంపేట పట్టణంలోని దోబిగల్లిలో నివాసం ఉంటున్న చంద్రపు అనసూయ(90) ఇంట్లో ఒంటరిగా ఉండగా సాయంత్రం 5.30- 6.00 గంటల ప్రాంతంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి పోస్టుఆఫీసునుండి వచ్చానంటూ ఇంట్లోకి చొరబడ్డాడు. వెంటనే ఆమెను బెదిరించి మెడలో ఉన్న 4 తులాల బంగారు పుస్తెలతాడును అపహరించుకొని పారిపోయాడు. బాధితురాలు కొడుకైన చంద్రపు రాంరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆ దిశంగా దర్యాప్తు మొదలుపెట్టారు. కాగా చుట్టుపక్కల వారిని విచారించగా వారు చెప్పిన ఆనవాలు ప్రకారం పట్టణంలోని సుభాష్‌గల్లిలో ఉంటున్న దొమ్మాట శివకృష్ణగా అనుమానించారు. పోలీసుల పరిశోధనలో భాగంగా బుధవారం నమ్మదగిని సమాచారం మేరకు శివకృష్ణను సుభాష్‌గల్లిలోని తన కొత్త ఇంటివద్ద పట్టుకొని విచారించగా తాను చేసిన నేరం ఒప్పుకొని, దొంగిలించిన పుస్తెలత్రాడును అప్పగించినట్లు సీఐ తెలిపారు. పంచుల సమక్షంలో గొలుసును స్వాధీనం చేసుకొని నిందితున్ని అరెస్టుచేసి, రిమాండుకు తరలించినట్లు సీఐ వెంకటరాజాగౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ బాల్‌రెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ ద్వారా మోసపోయిన వ్యక్తి

శివ్వంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త :

సైబర్ క్రైమ్ ద్వారా మోసపోయిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం... శివ్వంపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి సైబర్ క్రైమ్ ద్వారా మోసపోయాడు. ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌నెంబర్ నుండి అతనికి ఫోన్‌చేసి మీకు 10 లక్షల లోన్ వస్తుందని చెప్పగా నమ్మి లోన్‌కోసం ఇన్సూరెన్స్ ప్రాసెసింగ్ ఫీజు ఉంటుందని చెప్పి ఫోన్ పే ద్వారా 1 లక్ష 46 వేల 595 రూపాయలు కాజేశారు. ఫోన్ పేలో డబ్బులు వేసిన తర్వాత అతడు రెస్పాండ్ కావకపోవడంతో మోసపోయానని గ్రహించిన వ్యక్తి పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు. అదే విధంగా మండల ప్రజలు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని ఫోన్ చేసి ఓటీపీలు అడిగిన చెప్పవద్దని, అవసరమైన యాప్ లింకులను ఇన్‌స్టాల్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**కొండపాక, ఆగస్టు 14, ప్రభాతవార్త :** సిర్సనగండ్ల గ్రామంలో బుధవారం కొండపాక ఆయుర్వేద వైద్యురాలు రజిని ఉచిత వైద్యం శిబిరం నిర్వహించి వృద్ధులకు పలు జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా 50 సంవత్సరాలు పైబడిన 129 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పి, మధుమేహం, రక్తపోటు, కడుపులో మంట, మలబద్దకం, అర్షమొలలు, జలుబు, దగ్గు, మూత్ర సంబంధ వ్యాధులు, స్త్రీలకు సంబంధించి వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. వృద్దుల అరోగ్య సంరక్షణ, వ్యాధులను నివారించటం గుర్తించటం, సాధారణ వ్యాధులకు అయుర్వేద చికిత్స పై వృద్దులకు అవగహన కల్పించారు. కార్యక్రమంలో పార్మస్టిస్ శివ, డిఎంపిఒ భాను తేజ, రమేష్, అయుష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎంఆర్ఎఫ్

**కొండపాక, ఆగస్టు 14, ప్రభాతవార్త :** సిఎంఆర్ఎఫ్ పేదలకు వరమని రైతుబంధు సమితి మాజీ కో ఆర్డినేటర్ ర్యాగల్ల సుగుణ దుర్గయ్య అన్నారు. బుధవారం మండలపరిధిలోని బందారం, అంకిరెడ్డిపల్లి, దర్గా, సిర్సనగండ్ల, రాంపల్లి, గిరాయిపల్లి గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులు మైలరాం నర్సవ్వకు రూ॥ 60 వేలు, బుచ్చిగారి వెంకటేష్‌కు రూ॥ 60 వేలు, ఎండి మజార్‌కు రూ॥ 37 వేలు, తేలు లక్ష్మికి రూ॥ 26 వేలు, పోకల ఉమరాణికి రూ॥ 13 వేలు, వనజకు రూ॥ 10 వేలు, గాగిళ్లపూరం మల్లయ్యకు రూ॥ 14 వేల, కోల్పుల పర్శరాములుకు రూ॥ 5 వేల, గాలి బాలయ్యకు రూ॥ 10 వేలు, బొమ్మ వేణుకు రూ॥ 14వేలు, దబ్బెట ఎల్లవ్వకు రూ॥13 వేలు, పొడిశెట్టి రత్నవ్వకు రూ॥ 15 వేలు, ఇండ్ల మల్లయ్యకు రూ॥ 7 వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. నిధులు మంజూరు చేసిన మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దర్గా మాజీ సర్పంచ్ పొడిశెట్టి శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ నల్మాస్ వెంకటేశం, బిఆర్ఎస్ నాయకులు గొట్టె ఐలయ్య, గజ్వేల్ కర్ణాకర్‌రెడ్డి, బట్ట వెంకటేష్, దుద్దెడ ఎల్లా గౌడ్, చింతల యాదగిరి, వెంకటయ్య, దశరథం పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**నంగునూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాజగోపాల్‌పేట గ్రామానికి చెందిన కాటం రాజయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబీకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్‌గౌడ్ పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేల అర్థిక సహాయం అందించారు. అలాగే ఇటీవల పాలమాకుల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన అబ్దుల్ రజాక్ కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలయ్య తండ్రి మరణించడంతో కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట పార్టీ నాయకులు రంగు అశోక్‌గౌడ్, రాజేందర్, శ్రీనివాస్, కనకయ్య, శివ తదితరులు ఉన్నారు.

## అమృతమూర్తికి అశ్రునివాళి

**నందిగామ, ఆగస్టు 14 ప్రభాతవార్త** నందిగామ మండల కేంద్రంలో ఉన్నప్రిన్స్ ప్యాలెస్ ప్లాజాలో వంకాయల తిరుమలమ్మ దశదిన కర్మలో పలువురు బంధుమిత్రులు రాజకీయ ప్రముఖులు ఆయా పార్టీల నాయకులు అధికారులు హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చౌలపల్లి ప్రతా ప్‌రెడ్డి భీష్మ కిష్టయ్య రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాజీ ఎంపిపి శివశం కర్‌గౌడ్ మాజీ ఏఎంసి చైర్మన్ వంకాయల నారయాణరెడ్డి రాంరెడ్డి జగన్మోహన్‌రెడ్డి రామకృష్ణారెడ్డి రేగొండ భీమ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి చల్మారెడ్డి రవీందర్‌రెడ్డి వేణుగోపాల్‌రెడ్డి మాజీ సర్పంచ్ రామన్న జిల్లెల్ల వెంకటరెడ్డి తాండ్ర గోపాల్‌రెడ్డి విక్రమ్ శర్మ రేగొండ రాధాకృష్ణారెడ్డి రేగొండ రఘునాథ్‌రెడ్డి రేగొండ రమేష్‌రెడ్డి రమేష్‌రెడ్డి మాదారం యా దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విగ్రహాల ప్రతిష్ఠ పూజాలు

**శామీర్‌పేట, ఆగస్టు 14, ప్రభాతవార్త** శామీర్‌పేట గ్రామంలో శ్రీవీర భద్రస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట పూజా కార్యక్రమాలు ఈ నెల 15వ తేదీ నుంచి 17వరకు మూడు రోజుల పాటు జరుగ నున్నాయి. శామీర్‌పేట పెద్ద చెరువుకట్టమైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని శ్రీవీరభద్రస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట జరుగనున్నట్లు కట్టమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ వి.అశోక్ తెలిపారు. శ్రీకట్టమైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో ఆలయ కమిటీ పాలకవర్గం, గ్రామ నాయకుల, ప్రజలందరి సహకారంతో శ్రీవీరభద్రస్వామి ఆలయా న్ని పున:నిర్మాణం పనులు పూర్తి జరిగినట్లు తెలిపారు. గురువారం, శుక్ర, శనివారంలలో విగ్రహాల ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగనున్నాయి. విగ్రహాల ప్రతిష్ఠకు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొననున్నారు. దీనికి సంబంధించి ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు.

## మోత్కుపల్లి గ్రామంలో తిరంగా జెండా కార్యక్రమం

**కోట్‌పల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త;** రాష్ట్ర బీజెపి పార్టీ పిలుపు మేరకు కోట్‌పల్లి మండల బీజెపి అధ్యక్షులు క్రిష్ణయాదవ్ ఆధ్వర్యంలో ఉదయం పదిగంటలకు కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో తిరంగా జెండా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజెపి మండల ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, రాజేందర్‌రెడ్డి, పాండు, కర్ణకర్, పాల్గొన్నారు,


నిరసన వ్యక్తం చేస్తున్న మునిపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు

## బదిలీలు చేయాలని ఉపాధ్యాయులు నిరసన

**మునిపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త:** బదిలీలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండలకేంద్రమైన మునిపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 010 పద్దు ఖాతా నుంచి ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పిస్తున్నారని, కాని మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులను పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమను బదిలీలు, పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయులు సునీల్, రవి, నరేష్, మంగోత్, నర్సింగరావు, ఉష, ఆశలత, రమాదేవి, వాజిద, మహేష్, విజయలు డిమాండ్ చేశారు.

## పత్తి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు


చౌటకూరులో పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

**చౌటకూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సంగుపేట ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం పద్దతి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతులు సాగుచేస్తున్న పత్తి పంటలను ఏరువాక కేంద్రం సంచాలకులు కే రాహుల్ విశ్వకర్మ, శాస్త్రవేత్త కే సరిత సంగారెడ్డి జిల్లా దేశి ప్రోగ్రాం డీలర్లు పాల్గొని పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త సరిత పత్తి పంటను ఆశించిన రసం పీల్చు తెగులు నివారణకు జిగురు ఆట్టలు, గులాబి రంగు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలు అమర్చారు.

## ఆచార్య డిగ్రీ కళాశాలలో వంటకాల పోటీలు


చిరుధాన్యాల వంటకాలను ప్రదర్శించిన దృశ్యం

**జహీరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కళాశాలలో నిర్వహించిన వంటల పోటీలు ఆకట్టుకున్నాయి. 142 మంది విద్యార్థులు పాల్గొని వివిధ రకాల చిరుదాన్యాలు, కూరగయాలతో వంటకాలు, 40 రకాల మిఠాయిలు, బిర్యానీలు, రొట్టెలు తదితర వంటకాలు వండి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరికుమార్ మాట్లాడుతూ నానాటికి కనుమరుగవుతున్న సంప్రదాయాలను కొత్తతరానికి అందించాలన్న ఉద్దేశంతో ప్రతి సంవత్సరం కళాశాలల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వెంకట్‌రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు నందుగౌడ్, నవీన, దత్తు, రమేష్, నర్సింలు, నికిత, దీపిక, లావణ్య, ఇర్షత్ సుల్తానా, కరుణ, శ్వేత, అనూష, శిరీష, సల్మా విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి : డిఈఓ



కవేలి జడ్పీహెచ్ఎస్‌ను తనిఖీ చేస్తున్న డీఈఓ వెంకటేశ్వర్లు

**జహీరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** కోహిర్‌మండలం కవేలా గ్రామంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. కవేలి పాఠశాలలో వంటగదులు అపరిశుభ్రంగా, చీకటిగా ఉండటంతో డిఈఓ బాధ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, గదులు వెలుతురుతో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందించేందుకు సిద్ధంగా ఉన్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు నిల్వఉన్న గుడ్లను విద్యార్థులకు అందించవద్దన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్.శంకర్, ప్రధానోపాధ్యాయులు ఎలిజబెత్ రాణి, దొండిరావు, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, సిఆర్‌పిలు కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్‌లో బిజెవైఎం తిరంగ యాత్ర

**నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** పట్టణంలో బిజెవైఎం ఆధ్వర్యంలో బుధవారం తిరంగ యాత్రను నిర్వహించారు. గాంధీచౌక్ కూడలిలో యువకులతో కలిసి నాయకులు జనమనగణ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దశరథ్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్, మండల అధ్యక్షులు బూమ్‌రాజ్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిరాం, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాథోడ్ సంతోష్, పట్టణ అధ్యక్షులు రాజుగౌడ్, వడ్ల సాయందర్, సాయి సాగర్, సచిన్, శివ, లోకేష్, సతీష్, ఎస్సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.


నారాయణఖేడ్‌లో తిరంగ యాత్ర నిర్వహిస్తున్న బిజెవైఎం నాయకులు

# రామచంద్రాపురం డివిజన్‌లో బస్తీ దర్శన్

**రామచంద్రాపురం, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రామచంద్రాపుం డివిజన్ ఎస్సీ బస్తి 5వ బ్లాక్‌లో బుధవారం బస్తీ దర్శన్ నిర్వహించారు. బస్తీ దర్శన్‌లో భాగంగా జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డీఈ నరేందర్, ఏఈ ప్రభు, విద్యుత్ డిఈ లక్ష్మిప్రియా, శానిటేషన్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లుతో కలిసి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పాల్గొన్నారు. బస్తీలో గుంతలను పూడ్చాలని, వీధిదీపాలు తగిన సమయంలో వెలిగేలా చర్యలు తీసుకోవాలని, రోడ్ల మధ్యలో మ్యాన్‌హోల్స్‌లు గుంతలుమారి ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందని, మ్యాన్‌హోల్స్‌లో వర్షపు నీరు చేరితే వాహన చోదకులు, కాలినడక ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు బస్తీ దర్శన్ దృష్టికి తేగా స్పందించిన కార్పొరేటర్ పుష్పనగేష్ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామి చేశారు.

ఈ కార్యక్రమంలో ముత్తన్న, వీరయ్య, గడ్డం శేఖర్, నరేష్,కావలి శ్రీరాములు, బేకు యాదయ్య, బంటు నర్సింహా, జంగయ్య, రామకృష్ణ, శామ్యూల్, షకీరమ్మ, పుర నర్సింహా, శోభా, శ్రీను, సుమన్ తదితరులు పాల్గొన్నారు.


రామచంద్రాపురం డివిజన్‌లో బస్తీ దర్శన్‌లో పాల్గొన్న కార్పొరేటర్, అధికారులు

### అశోక్‌నగర్‌లో ఓపెన్ డ్రైన్ పనులను ప్రారంభించాలి

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ కాలనీలోని శేఖర్ టైలర్స్ నుంచి నాలావరకు ఏర్పాటు చేయనున్న ఓపెన్ డ్రైవ్ పనులను త్వరగా ప్రారంభించాలని కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం పనుల నిర్మాణ ప్రాంతాలను జిహెచ్ఎంసి డీఈ నరేందర్, ఏఈ ప్రభు, కాంట్రాక్టర్ సుబ్బారెడ్డిలతో కలిసి పరిశీలించి తన స్వంత నిధులతో విద్యుత్ స్థంభాలను తొలగింపచేశారు. పనులను నాణ్యవంతంగా నిర్మించాలని కాంట్రాక్టర్ సుబ్బారెడ్డిని ఆదేశించారు. కార్యక్రమంలో ఖలీమ్, పవన్, శామ్యూల్ పాల్గొన్నారు.


రైస్‌మిల్లు వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

## వరిగుంతం గ్రామంలో రైస్‌మిల్లు వేలంపాట

**కొల్చారం, ఆగస్టు 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుంతం గ్రామ శివారులోని సీతారామాంజనేయ బాయిల్డ్ రైస్‌మిల్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్ నిర్వహించడం జరిగిందని కొల్చారం తహాశీల్దార్ మహమ్మద్ గఫార్ మియా తెలిపారు. బుధవారం కొల్చారం తహాశీల్దార్ కార్యాలయం ఆవరనలో పైడి శ్రీధర్‌గుప్తా నుండి స్వాధీనం చేసుకున్న రైస్‌మిల్లుకు వేలం పాట నిర్వహించారు. టెండర్‌లో అల్లాదుర్గం మండలం గడి పెద్దాపూర్ గ్రామానికి చెందిన విఠల్‌రెడ్డి అనే వ్యాపారి 10 కోట్ల 51 లక్షల 1116 రూపాయలకు వేలం పాట పడి రైస్‌మిల్లును దక్కించుకున్నారని తహాశీల్దార్ గఫార్ మియా తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వం నిర్ధేశించిన ధరం 10 కోట్ల 24,20,046 రూపాయలని, అంతకంటే ఎక్కువ ధర రావడంతో వేలం పాట ప్రక్రియను పూర్తి చేసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు నివేదికను పంపడం జరుగుతుందని తహాశీల్దార్ గఫార్ మియా తెలిపారు. టెండర్ విధివిధానాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటారని తహాశీల్దార్ గఫార్ మియా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ గఫార్ మియా, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ప్రభాకర్, రెవెన్యూ సిబ్బంది సాయిలు, వేలంపాటలో పాల్గొన్న రైస్‌మిల్లు వ్యాపారస్తులు, రెవెన్యూ సిబ్బది, సాయిలు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**శివ్వంపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త:** మండలంలోని ఉసిరికపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డుసభ్యులు పద్మ అనారోగ్యంతో మరణించినందున జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు, నిత్యావసర సరుకులు అందజేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి చెన్నా నాయక్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, నీరుడి కృష్ణ, శ్రీను నాయక్, భాస్కర్, దుర్గయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సహాయం..

**శివ్వంపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త:** మండలంలోని పెద్దగొట్టిముక్కుల గ్రామానికి చెందిన గుండ నాగమణి, వెంకటేష్ దంపతుల కూతురు స్వవప్న వివాహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు హన్మంత్‌రెడ్డి, యువ నాయకులు నాగరాజు, సింగిరెడ్డి దుర్గారెడ్డి, ప్రశాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెల బహూకరణ

**వెల్దుర్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అంగడిపేట కాలనీకి చెందిన బోయిన రాజు కూతురు వివాహానికి మాజీ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి పుస్తెలు,మెట్టెలను అందజేశారు. బుధవారం కాంగ్రెస్ నేత, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టాగౌడ్, నాయకులు సత్తయ్య, మైసయ్య, మల్లేశం పాల్గొని వివాహానికి పుస్తె మెట్టెలను బహుకరించారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

**వెల్దుర్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని బుధవారం స్థానిక ఏఎస్ఐ సాధత్ మియా ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఫోన్‌లతో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ, ఇతర నెంబర్లు అడిగినట్లయితే వారికి ఎలాంటి జవాబు చెప్పవద్దన్నారు. ఏదైనా సమస్య ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ సాధత్ మియా


దేవయ్య మృతదేహం వద్ద సంతాపం తెలుపుతున్న టీపీటీఎఫ్ నేతలు

## కవి, వాగ్గేయకారుడు చిట్యాల దేవయ్య మృతి పట్ల సంతాపం

**కొల్చారం, ఆగస్టు 14 ప్రభాతవార్త:** రిటైర్డ్ ఉపాధ్యాయులు చిట్యాల దేవయ్య మృతి పట్ల టీపీటీఎఫ్ జిల్లా కమిటీ అధ్యక్షులు సంగయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాదగిరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హీరాలాల్, సత్యనారాయణ, జిల్లా నాయకులు సురేందర్, ఎర్ర శంకర్, జీవరత్నం, దేవదానంలు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సంగయ్య, వెంకట్రామిరెడ్డిలు మాట్లాడుతూ దేవయ్య గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కవిగా, గాయకునిగా కళాజాతలను అనేక గ్రామాల్లో న్విహించి అక్షర సంక్రాంతి కార్యక్రమాలను నిర్వహించారని, వారు సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపడానికి సామాజిక ఉద్యమాలతో కలిసి పనిచేయడం జరిగిందని తెలిపారు. సమ సమాజ నిర్మాణానికి తన వంతు కృషి చేశారని అన్నారు. వారి మృతి సామాజిక ఉద్యమాలకు తీవ్ర నష్టమని అన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మనూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉసిరికెపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్‌రావును మాజీ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. రాజేందర్‌రావు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స అందుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుసుకున్న భూపాల్‌రెడ్డి రాజజేందర్‌రావు నివాసానికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తనయ శ్రేయరెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, ఉపాధ్యక్షులు కిషన్‌రావు, కో-ఆప్షన్ సభ్యులు సలీం, ధన్వార్ మాజీ సర్పంచ్ సిద్దయ్య, నాయకులు ఖదీర్, సంతోష్‌రావు, రామారావు, అంజిరెడ్డి, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుల ప్రదానోత్సవానికి తరలిరండి

### -బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణాగౌడ్

**శివ్వంపేట, ఆగస్టు14 ప్రభాతవార్త:** నర్సాపూర్‌నియోజకవర్గంలో స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, విద్యావికాస్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాలకు మండలం నుండి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై విజయవంతంచేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్ అన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**శివ్వంపేట, ఆగస్టు 14ప్రభాతవార్త:** మండలంలోని ఉసిరికపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు పద్మ అనారోగ్యంతో మరణించినందున గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 6 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు సత్యాగౌడ్, భిక్షపతిగౌడ్, రామచంద్రాగౌడ్, లక్ష్మీనారాయణ, శేఖర్‌గౌడ్, సహదేవ్, పాండ్యా, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

### దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస్‌రెడ్డి

తొగుట, ఆగస్టు 14, ప్రభాతవార్త : గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో 60 వీధి దీపాలు, ఎస్సీ కమ్యూనిటీహాల్, మహిళా భవనంకు బోరు మోటారు బుధవారం అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పల్లెల్లో కనీస వసతులు కల్పించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. గ్రామాలలో నెల కొన్న సమస్యలను తన దృష్టికి తేస్తే మంత్రులు సురేఖ, ప్రభాకర్‌గౌడ్‌ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే తుక్కాపూర్ కాశ గుడిసెల కాలనీలో పర్యటించి తాగునీటి అవసరాల కోసం 40వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్‌కు రూ.30 వేలు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. ఆయన వెంట పార్టీ నాయకులు అక్కం స్వామి, కనకయ్య, కిషన్, జీడిపల్లి స్వామి, నాగరాజు,భాను, సంతోష్, గణేష్, గంగిడి నరేష్, అల్వాల మాజీ సర్పంచ్ కిష్టయ్య తదితరులు ఉన్నారు.

# విద్యారంగానికి ప్రాధాన్యతనివ్వాలి : మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** విద్యరంగానికి అధికప్రాధాన్యత ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యకు అధిక ప్రాధ్యతన ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీల్లో ఎస్జీటీలుగా ఉపాధ్యాయులు ప్రమోషన్లలో బదిలిపై వేరే ప్రాంతాలకు వెళ్లారు. బదిలీపై వెళ్లిన స్థలాల్లో కొన్ని చోట్ల ఇప్పటివరకు ఉపాధ్యాయులను నియమించలేదని, ఆయా పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు అన్నిరకాలుగా నష్టపోతున్నారన్నారు. ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కొందరు టీచర్లను కస్తూర్బా పాఠశాలల్లో వార్డెన్లుగా డిప్యూటేషన్‌పై పంపడం సరికాదన్నారు. విద్యార్థుల చదువులు నష్టపోకుండా ఆయా పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మనూరు మండల అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, మాజీ ఎంపీటీసీ ముజమ్మిల్, నాయకులు అభిషేక్ శెట్కార్, లయక్, మాజీ సర్పంచ్ రాజునాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

## మానసిక ఒత్తిడికి దూరంగా ఉంటేనే భవిష్యత్ : వైద్యులు

**న్యాల్‌కల్, ఆగస్టు 14, ప్రభతవార్త:** విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించడానికి వైద్యులు బుధవారం అవగాహక కార్యక్రమాలు నిర్వహించారు. న్యాల్‌కల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హద్నూర్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మిర్జాపూర్(బి) పిహెచ్‌సిల ఆధ్వర్యంలో సంగారెడ్డి డాక్టర్లు మధు, మధుమోహన్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు మానసిక ఒత్తడికి గురికాకుండా పాటించాల్సిన పద్దతులపై వివరించారు. మానసిక ఒత్తిడికి దూరంగా ఉంటేనే భవిష్యత్తు బంగారు మయంగా మారుతుందని గుర్తు చేశారు. ఆయా కార్యక్రమాల్లో సిస్టర్ ప్రసన్న, న్యాల్‌కల్ పిహెచ్‌సి డాక్టర్ అమృత్‌రాజ్, సూపర్‌వైజర్ డి మార్త, మిర్జాపూర్(బి) వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు అమ్మవారి చీరలు వేలం

**మనూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలవున్న శ్రీనల్లపోచమ్మ అమ్మవారికి భక్తులు మొక్కుబడిలో భాగంగా సమర్పించిన చీరలను ఈ నెల 16వ తేదీన ఉదయం 11.30 గంటలకు వేలం వేయడం జరుగుతుందని ఇఓ శివరుద్రప్ప పేర్కొన్నారు. ఆలయ ఆవరణలో నిర్వహించే బహిరంగ వేలంలో ఆసక్తిగల భక్తులు పాల్గొని అమ్మవారి చీరలను దక్కించుకోవాలన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు అందచేసిన ఉపాధ్యాయులు

**మునిపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త:** తండ్రి దశరథ్ జ్ఞాపకార్థం మండల కేంద్రమైన మునిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యను భోదిస్తున్న ఉపాధ్యాయులు చంద్రమౌళి ప్రతి స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులకు ప్రోత్సహకాలు అందిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా ఈ పర్యాయం మండలంలోని మగ్గుమ్‌పల్లి, బోడిశెట్టిపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యను అర్జిస్తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసేందుకు స్టీలు ప్లేట్లు అందించారు. విద్యార్థులకు ప్రతి సంవత్సరం చేయుత అందిస్తున్న ఉపాధ్యాయులు చంద్రమౌళిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మగ్దుమ్‌పల్లి, బొడిశెట్టిపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యాదయ్య, వసంత్, ఉపాద్యాయులు సిద్దేశ్వర్, యాదగిరి, కిష్టయ్య, భానుప్రకాష్, ఉమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇరక్‌పల్లిలో తాగునీటి సమస్య

**నాగల్‌గిద్ద, ఆగస్టు 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇరక్‌పల్లి మేగాతండాలో తాగునీటి ఎద్దడి నెలకొంది. తండాకు మిషన్ భగీరథ నీరు సరఫరా ఆగిపోవడంతో తాగునీటికై తహతహలాడుతున్నామని తండా వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తండాలో నెలకొన్న నీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేదని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తండాకు మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యేలా చేసి తమ గొంతులు తడారకుండా చూడాలని తండా వాసులు వినతి చేస్తున్నారు.

## మున్సిపల్ సిబ్బందికి నిత్యావసర సరుకులు పంపిణీ


నిత్యావసర సరుకులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 14 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ సిబ్బందికి నిత్యావసర సరుకులు సబ్బులు, నూనెలు, బూట్లు, అప్రన్ డ్రెస్ కోడ్, గ్లౌజులు తదితర వస్తువులను మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నర్సయ్య అందజేశారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో సిబ్బంది సేవలు అభినందనీయమని అన్నారు. దోమల నివారణకోసం ఆయిల్‌బాల్స్, దోమలస్ప్రే చేసేటప్పుడు తప్పనిసరిగా గ్లౌజ్‌లు వాడాలని సూచించారు. మున్సిపల్ సిబ్బందికి ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, గంగిశెట్టి చందన రవీందర్, బొగ్గుల చందు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, మున్సిపల్ జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు14 ప్రభాతవార్త:** టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు మెదక్ పట్టణానికి చెందిన నాగమల్లి శ్రీనివాస్ (65) మధ్యాహ్నం రాందాస్ చౌరస్తా వద్ద నడుచుకుంటూ వెళ్తున్నాడు. సిగ్నల్ వద్దకు వచ్చిన టిప్పర్ ఆగడంతో వాహనాన్ని దాటి వెళ్లేందుకు ప్రయత్నించగా టిప్పర్ కదిలింది. శ్రీనివాస్ రోడ్డు దాటుతున్న విషయాన్ని గుర్తించకుండా డ్రైవర్ వాహనాన్ని ముందుకు కదిలించాడు. వాహనం వెళ్తున్న విషయం గమనించకుండా వెళ్లడంతో శ్రీనివాస్ పైనుండి టిప్పర్ వెళ్లింది. తలపై నుంచి టైర్ వెళ్లడంతో తల భాగం నుజ్జు నుజ్జు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. ఆలయాల్లో సేవ కార్యక్రమాలు నిర్వహించే శ్రీనివాస్ మృతి చెందడం పలువురిని కంటతడి పెట్టించింది.

## చెరువులో పడి వ్యక్తి మృతి

**వర్గల్, ఆగస్టు 14 (ప్రభాతవార్త):** చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి చెరువులో పడి మృతిచెందిన సంఘటన వర్గల్ మండలం మాదారం గ్రామంలో జరిగింది. గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మాదారం గ్రామానికి చెందిన మొర్రె యాదగిరి(45) అనే వ్యక్తి మంగళవారం ఉదయం 11.30 గంటలకు చేపలు పట్టడం కోసం గ్రామ శివారులోని ఐలేని చెరువుకు వెళ్ళాడు. ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడడంతో మృతిచెందాడు. అతని కోసం చెరువులో వెతకగా రాత్రి 11 గంటల సమయంలో యాదగిరి శవం లభ్యమైంది. మృతుని తండ్రి రామచంద్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నకిలీ డిఫెన్స్ లిక్కర్ బాటిళ్ల పట్టివేత

### -వాహనంతో పాటు 42 బాటిళ్లు స్వాధీనం

**జహీరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** డిఫెన్స్ మద్యం అమ్మకాలు చెల్లనివయితే డిఫెన్స్ బాటిళ్లలో నకిలీ మద్యం నింపి అమ్మకాలకు ప్రయత్నిస్తున్న అక్రమార్కుల ఆటలను మెదక్ జిల్లా ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు బుధవారం భగ్నం చేశారు. కర్ణాటకలోని బీదర్ ప్రాంతానికి చెందిన అంబుదాస్, అభిషేక్ డిఫెన్స్ బాటిళ్లను పోగు చేసి వాటిలో తక్కువ క్వాలిటీ కల్గిన మద్యాన్ని నింప ఎవరికి అనుమానం కలగకుండా తెలంగాణలో అమ్మకాలు చేపట్టేందుకు బీదర్ నుంచి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంకు మద్యంను తరలించారు. విశ్వసనీయంగా సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ పి వీణారెడ్డి, సిహెచ్ చంద్రశేఖర్, ఏ అనిల్‌కుమార్‌లు నకిలీ మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. పోలీసులు పట్టుకున్న నకిలీ మద్యం విలువ రూ. 11 లక్షలమేర ఉంటుందని వారు వివరించారు. నకిలీ మద్యాన్ని పట్టుకున్న అధికారులను ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి, మెదక్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.


నకిలీ మద్యాన్ని పట్టుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం